నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
13 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



## వైసీపీలో రాలుతున్న
# ప్రధాన కొమ్ములు

**సిఎం జగన్ ఒంటెద్దు పోకడే కారణం:ఎమ్మెల్సీ జంగా**

- వైసిపి పాలనలో బీసీల అనచివేత
- పవర్స్ లేని తాత్కాలిక పదవులు
- కార్పోరేషన్లకు నిధుల విడుదల సున్నా
- రాష్టానికి రాజధాని లేకుండా చేశారు
- కార్పోరేషన్ చైర్మన్లకు జగన్ దర్శనం కరువు
- బీసీ ఆత్మగౌరవ పోరాటానికి 'సిద్ధం' అవుతున్నా
- వైసిపి బీసి వింగ్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ జంగా

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అధికార వైసిపి చెట్టుకు ప్రధాన కొమ్మలు ఒక్కొక్కటిగా రాలి పోతున్నాయి. 2019లో ఝుంఝూత మారతంలా దూసుకొచ్చిన వైస్‌పి అధికారం చేజిక్కించుకుంది. రాష్ట్రంలో వట వృక్షంలా మారింది. ప్రజలు ఇచ్చిన 51శాతం మాండేట్ ను ఐదేళ్ళకు మాసకబార్చుకుందా..? అన్న సంశయం వ్యక్తమవుతోంది. దేశ చరిత్రలోనే ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతోన్న చరిస్మా ఎందుకు తగ్గుతోందన్న ప్రశ్న వైసిపి అగ్రనేతల్లో మస్తిస్కాన్ని తొలిచి వేస్తోంది. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతోన్న నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా భావించి అభ్యర్థులును మార్చటం, కొందరికి సీట్లు ఇవ్వకపోవడంతో కొందరు నేతలు పార్టీలు మారటడం, మరి కొందరు అధిష్టానంపై స్వరం పెంచడం చేస్తే, మరి కొందరు నేతలు సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డినే టార్గెట్ చేశారు. ఇందులో ప్రధానంగా వైసిపి బీసీ బిభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఉండటం విశేషం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఒంటెద్దు పోకడ పోతున్న నేపథ్యంలో పార్టీలో ఒక్క సమాజిక వర్గంకు మాత్రమే ప్రధాన్యత నిస్తున్న నేపథ్యంలో బీసీలకు అన్యాయం జరుగతుందని ఆరోపించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా జంగా వ్యాఖ్యలు చర్చనీయాంశ మయ్యాయి. అయితే జంగాకు సీటు ఇవ్వక పోవడం వల్లనే ఆయన ఈ ఆరోపణలు చేస్తున్నారని వైసిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుండగా, గత కొంత కాలంగా వైసిపి వ్యవహార శైలిపై ఎమ్మెల్సీ జంగా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.వైపిపి విజయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి బీసీ వర్గాలను వైసిపికి దగ్గర చేయడంలో కీలక భూమిక పోషించిన జంగా 56 కార్పోరేషన్ల ఏర్పాటులో సైతం ప్రధాన భూమిక పోషించారు. ఈనేపథ్యంలో పార్టీ ఆయనకు అధికారంలోకి రాక మునుపే ఎమ్మెల్సీ పదవిని ఇచ్చుఇ గౌరవించింది. అదే విధంగా అధికారంలోకి రాగానే ఆయనకు మంత్రి పదవి ఇవ్వచ్చున్న ప్రచారం కూడా జరిగింది. అయితే రెండు దఫాలుగా మంత్రి వర్గాన్ని విస్తరించిన జగన్మోహనరెడ్డి సామాజిక సమీకఊనం కారణంగా జంగాకు మంత్రి పదవి ఇవ్వలేక పోయారనన్న భావన మిగతా 3వ పేజీలో



సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపిన
## ఎమ్మెల్యే కాసు

- పల్నాడు ప్రజలు రుణం తీర్చుకుంటారంటోన్న ఎమ్మెల్యే కాసు
- నియోజకవర్గ అభివృద్ధికి రూ.3471 కోట్లు ఇచ్చిన సీఎంకు ధన్యవాదాలు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

పల్నాడు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మీరు చూపిస్తున్న చొరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విద్య వైద్య పారిశ్రామిక రంగాలలో ఉన్నాడు ప్రాంతం అభివృద్ధి చెందాలని లక్ష్యంతో మీరు అనేక విధాలుగా చొరవ చూపారని, నిధులు కూడా వెంటనే రిలీజ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పల్నాడు ప్రజలకు చిరకాల స్వప్నంగా ఉన్న వరకపూడిశెల ప్రారంభానికి శంకుస్థాపన శంకుస్థాపన చేసిన మిగతా 3వ పేజీలో

## ఏపీ రాజధాని అమరావతి

-మంత్రి అంబటి రాంబాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతినే అని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం నరసరావుపేటలో మున్సిపాలిటీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంచలన కామెంట్ చేశారు. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల సిద్ధాంతాన్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే వైజాగ్ ని పాలనా రాజధానిగా కొనసాగించాలని దాదాపు రూ. 400 కోట్లతో ఋషికొండపై కార్యాలయం నిర్మాణం కూడా చేపట్టారు. కోర్టు అడ్డంకులు కారణంగా అక్కడికి వెళ్ళలేకపోయారు. ఇదిలా ఉంటే మంత్రి అంబటి రాంబాబు ఏపీ రాజధాని అమరావతి అని విలేకరుల సమావేశంలో చెప్పటం విమర్శలకు దారితీసింది. అంబటి రాంబాబు మాట్లాడుతూ జనసేన అని పవన్ కళ్యాణ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని అన్నారు. పవన్ కళ్యాణ్ ఎవరితో పొత్తు పెట్టుకున్నాడు స్పష్టత లేదని అన్నారు. రానున్న ఎన్నికలు వైయస్ జగన్మోహన్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు మధ్యనే జరుగుతాయని అన్నారు. ఇతర నాయకులు అంత ప్రభావం చూపించారని అన్నారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాచర్ల మిగతా 3వ పేజీలో

## " కన్నా" సమక్షంలో "దేశం"లో చేరికలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం 28వ వార్డుకు చెందిన దూపగుంట్ల జానకి రామారావు, గుంటూరు ఆశీర్వాదం, సర్వేపల్లి వెంకట్రావు, షేక్ బాబు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 15 కుటుంబాల వారు (రజకులు) మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో సోమవారం చేరారు. వీరందరికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువా కప్పి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ షేక్ సైదా, ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్ భాషా జానీ బాబు, తొరటి వెంకటరావు, కటకం రామకృష్ణ, సర్వేపల్లి సీతయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్నెపాడు గ్రామంలో లూథరన్ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న "కన్నా"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ల మండలం, నార్నెపాడు గ్రామంలో సోమవారం జరిగిన క్రీస్తు రూపాంతర లూథరన్ చర్చ్ నూతన ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రారంభోత్సవ అనంతరం సంఘ పెద్దలు, పాస్టర్లు, ప్రార్థన చేసి "కన్నా"ను ఆశీర్వదించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పోలూరి యలమంద, మాజీ సర్పంచ్ రావిపాటి దేవేందర్ రావు, పాతూరి పెంచలయ్య, పాతూరి జనార్ధన్ రావు, వేమూరి రాము, వేమర్తి వెంకటరత్నం, మణిక యేసయ్య, మణిక సుందర్ రావు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకట్ మృతదేహానికి నివాళులర్పించిన యరపతినేని



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పట్టణంలోని ఆంధ్రా బ్యాంకు వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలంలోని కోనంకి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు తురకా వెంకట్ (కోనంకి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తురకా శ్రీనివాసరావు కుమారుడు) భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే యరపతినేని పరామర్శించి,ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# 108 సిబ్బందికి వసతి గృహం... పార్కింగ్ ఏర్పాటు






సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

108 సిబ్బందికి వసతి గృహం, పార్కింగ్ ఏర్పాటును సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు.108 చోదకుడు కిరణ్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ కింద గత 8 సంవత్సరాల నుంచి 108 సిబ్బందిగా పనిచేస్తున్నామని, ఎన్నో అత్యవసర సమయాల్లో మేము పేషంట్లని ఇంటి దగ్గర నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ కి భద్రంగా చేరుస్తామని, కొన్ని సమయాల్లో అంబులెన్స్ లోనే అత్యవసర చికిత్స మేము చేస్తామని, అటువంటి మాకు వసతి సదుపాయం కావాలని కొన్ని సంవత్సరాలుగా అధికారులు అడుగుతున్నా కూడా స్పందన లేదన్నారు. దీంతో హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ని సంప్రదించగానే మా బాధను అర్థం చేసుకొని వెంటనే వసతి గృహం, పార్కింగ్ ప్లేస్ కల్పించారని వారు సంతోషం వ్యక్తం చేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డా. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ... 108 సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో బాగా ఉపయోగపడతారని, కరోనా సమయంలో కూడా 108 సిబ్బంది ఎంతో కీలక పాత్ర పోషించారని, వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డ్యూటీలు నిర్వహించి ఎన్నో ప్రాణాలు కాపాడారని, వారికి వసతి గృహం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. దీనికి ముఖ్యంగా జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ సహకారంతో వసతి గృహాన్ని అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ పైలెట్ కిరణ్, పైలెట్ వెంకటేష్, టెక్నీషియన్స్ సురేష్, కోటయ్య పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో బీజేపీ జెండా ఎగరాలి: బీజేపీ నాయకులు



నూజెండ్ల మేజర్‌న్యూస్

భారతీయ జనతా పార్టీ చేపట్టిన గావ్ ఛలో అభియాన్ లో భాగంగా పల్లెకి పోదాం కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించే కార్యక్రమం బిజెపి మండల నాయకులు కార్యకర్తలు చేపట్టారు. స్థానిక కార్యకర్తలతో కలిసి వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది. భారతదేశానికి మోడీ సేవలు అవసరమని తిరిగి మోడీ ప్రధానమంత్రి కావడం వలన దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. అందులో భాగంగా ఉచితంగా కరోనా వ్యాక్సిన్, ఆయుష్మాన్ భారత,గృహ నిర్మాణాలు ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, స్వచ్ఛభారత్ మొదలైన సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. వైకాపా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే జగన్ పథకాలపై తన బొమ్మ పెట్టుకుని మేము అందిస్తున్నామని చెప్పుకోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భాజపా విజయ ఢంకా మోగిస్తుం దని అన్నారు. ప్రతి ఒక్కరు బీజేపీ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని అని అన్నారు. అలాగే గ్రామాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రతిరోజు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య, పల్నాడు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు జడ్డా లక్ష్మీనారాయణ, శావల్యాపురం మండల అధ్యక్షులు పూరేటి పేరయ్య, నూజెండ్ల మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ తదితరులు, కార్యకర్త లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం- 2023 ను వెంటనే రద్దు చేయాలి

**సత్తెనపల్లి బార్ అసోసియేషన్ "లింగారెడ్డి"**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2023 ను వెంటనే రద్దు చేయాలని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సత్తెనపల్లి పట్టణం లోని తాలూక న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం ముందు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఈ చట్టం అమలు జరిగితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, సన్నకారు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లితుందని, ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని పలు నినాదాలు చేశారు. ఈ శిబిరంలో న్యాయవాదులు కాకర్ల హరి బాబు, రాజశేఖరుని గోపాల కృష్ణమూర్తి, వడియాల పాపారావు, బుతుకూరి రామిరెడ్డి, బొగ్గవరపు కోటేశ్వరరావు, ఉన్నం నయన, కేదారి సాయి, సీనియర్ న్యాయవాద గుమస్తా కూచిపూడి జీవ అచ్యుత రాజులు కూర్చొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది దేవినేని దస్తగిరిరావు, చిట్టా విజయ భాస్కరరెడ్డి, చలువాది చిన సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, గంగూరి అజయ్ కుమార్, బత్తుల ఆదినారాయణ, చిలుకా చంద్రశేఖర్, బత్తిన శ్రీనివాసబాబు, నరిశేటి వేణుగోపాల్, తవ్వా హరి నాథ్, రాజవరపు నరసింహారావు పాల్గొన్నారు.

# సుందరయ్య కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి: సీపీఎం

వినుకొండ, మేజర్‌న్యూస్

ఏళ్ళ తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని చీకట్లో, మురుగులో నివాసం ఉంటున్న సుందరయ్య నగర్ వాసులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, నాయకులు విఫలమయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ వాసులు పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ చేసి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి 250 కుటుంబాలు సుందరయ్య నగర్ లో నివాసం ఉన్నాయని అన్నారు. కాలనీ వాసులు రాత్రి వేళల్లో చీకట్లో ఉండాల్సి వస్తుందని వర్షం పడితే రోడ్లు, మురుగు కాలువలు లేక మురుగులోనే మగ్గిపోతున్నారని అన్నారు. ఇళ్లల్లో కరెంటు సౌకర్యం, వీధుల్లో లైట్లు లేక చీకట్లో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడం జరిగిందని చెప్పారు.




రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రతిని ధులు ఓట్ల కోసం కాలనీకి రావాలంటే సమస్యలు పరిష్క రించాల్సిందేనని అన్నారు. అధికారులు స్పందించి కాలనీలో మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తూ రేషన్ ఆటోను పంపాలని, పింఛన్ లు కాలనీకి వచ్చి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా అనంతరం తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె హనుమంత రెడ్డి, ఏ ఆంజనేయులు, ఆర్ ముని వెంకటేశ్వర్లు, జి నవీన్ కుమార్, ఎస్.కె నా సర్ బీ, రామకృష్ణ, గంగాధర్ లు పాల్గొన్నారు.

# గామాలపాడు సొసైటీ రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కాసు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** గామాలపాడు సొసైటీ భూముల సమస్యపై ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పందించారు. ఈ సమస్యలపై రైతులతో కలిసి వెళ్లి



పల్నాడు జిల్లా కలెక్టర్ లోతటి శివశంకర్ కు వివరించారు. గామలపాడు సొసైటీ భూముల రైతులు. సమస్యను విన్న వెంటనే కలెక్టర్ గారు స్పందించి ఈ సమస్యను విచారించి రెండు రోజుల్లోగా రిపోర్ట్ ఇవ్వవలసిందిగా గురజాల ఆర్డీవో ను ఆదేశించారు. భూముల విషయమై ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా గామాలపాడు సొసైటీ భూముల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కాసు

(మొదటి పేజీ తరువాయి)

మీకుధన్యవాదాలు అన్నారు. పల్నాడు ప్రాంతంలో ఎక్కడ 50 పడకల ఆసుపత్రి లేని ప్రాంతంలో సుమారు రూ. 500 కోట్ల రూపాయల వ్యయంతో 600 పడకల ఆసుపత్రి ని బ్రాహ్మణపల్లి వద్ద ధన్యవాదాలు తెలిపారు. నాగార్జునసాగర్ పక్కనే ఉన్న తాగటానికి గుప్పెడు నీళ్లు అందుకే లేని పరిస్థితుల్లో పల్నాడు వాసులు ఉన్నారన్నారు. ఇలాంటి తరుణంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం మీరు చేపట్టిన ప్రాజెక్టులు పల్నాడు ప్రజల ఇంటి ముంగిటికే కృష్ణ నీరు తీసుకువచ్చారన్నారు. ఈ నేపథ్యంలో రూ.500 కోట్ల నిర్మిస్తున్న హాస్పిటల్ భవనానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాస్పిటల్ కళాశాలగా పేరు పెట్టేందుకు అంగీకరించినందుకు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.కాగా,ఈ హాస్పిటల్ అందుబాటులోకి వస్తే తలనొప్పి, కాలు నొప్పి నుండి అత్యవసరమైనటు వంటి లివర్ గుండె మార్పిడి, బ్రెయిన్ మార్పిడి అటువంటి పెద్దపెద్ద జబ్బులని ట్రీట్మెంట్ కూడా అందుబాటులోకి వస్తుందని పల్నాటి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీ రాజధాని అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న నరసరావుపేటలో వైసిపి ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన మాజీ మంత్రి అనిల్ యాదవ్ ను ఆహ్వానిస్తూ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అభిమానులు ,శ్రేయోభిలాషులు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన మేయర్

## ఆరోగ్య సమస్యలతో అడ్మిట్ అయిన వారికి పరామర్శ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని శారదా కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో వివిధ ఆరోగ్య సమస్యలతో అడ్మిట్ అయిన వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించి, తదుపరి నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, ప్రజారోగ్య, సచివాలయాల కార్యదర్శులు మరియు వాలంటీర్లతో ప్రత్యేకంగా సమావేశమై బాధితులు త్వరగా కోలుకునేందుకు మరియు సదరు ప్రాంతంలో సమస్య పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సిబ్బందికి దిశా-నిర్దేశం చేస్తున్న గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు గారు,నగర కమిషనర్ కీర్తి చేకూరి గారు,నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా , డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు త్రాగునీరు సరఫరా చేయు మంచి నీటి ట్యాంకర్స్‌ను శుభ్రం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ కార్యదర్శులు మరియు వాలంటీర్లు శారద కాలనీలోని 1వ లైన్ నుండి 32వ లైన్ వరకు వారి పరిధిలోని అన్ని గృహాలకు వెళ్ళి ప్రతి గృహం నుండి త్రాగునీటి శాంపిల్స్ సేకరించాలన్నారు. ప్రతి గృహం నుండి త్రాగునీటి శాంపిల్స్ సేకరించిన అనంతరం,వాటి తాలూకు పేర్లు మరియు ఫోన్ నెంబర్లకు మైంటైన్ చేయుటకు, ప్రత్యేకంగా రిజిష్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రజలు త్రాగునీటిని 2,3 రోజుల వరకు తప్పకుండా కాచి చల్లార్చిన తర్వాత మాత్రమే త్రాగాలన్నారు. ప్రజలకు చిన్నపాటి అనారోగ్యం ఏర్పడిన వెంటనే తమ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ ను సంప్రదించి,సరైన వైద్యం పొందాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ల యందు డ్యూటీ డాక్టర్లు,మెడికల్ సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ధూపాటి వంశీ బాబు,డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి, ఆషా, సుందర రామిరెడ్డి, బయాలజిస్ట్ మధుసూదన్ రావు, ఇతర ఇంజనిరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు, వైద్యాధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డులో ఎన్నికల ప్రచారం చేసిన "కన్నా"





**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి పట్టణం 22వ వార్డు లో మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ ర్యాలీతో కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా కార్య సిద్ధి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి "కన్నా" పూలమాలలు వేసి నివాళులర్పించారు. "కన్నా" వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి, తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్, పల్నాడు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళమరేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ -చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, క్లస్టర్ ఇన్చార్జులు రామాంజనేయులు, మార్కెట్ రాజు, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు లక్ష్మి తులసి, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి పూడి రాజేశ్వరి, బోడంపుడి రాజేశ్వరి, ఆండాలు నియోజవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రాంబో బుడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొక్కా సంగీతరావు, 22 వార్డు ఇన్చార్జి మల్లాల నరసయ్య, వార్డు అధ్యక్షులు సయ్యద్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శి గోపు శ్రీను, బూత్ కన్వీనర్ లు షేక్ మహబూబ్, షేక్ గౌస్ నాయకులు షేక్ దూకే, సయ్యద్ మహబూబ్, షేక్ షరీఫ్, పోతుగంటి రామకోటేశ్వరావు, ఆకుల నాగేశ్వరరావు, కంబాల వెంకటేశ్వరరావు, నోముల ప్రకాష్, జింక లోకేశ్వరరావు, దేవతి శివప్రసాద్, 11వ వార్డు కౌన్సిలర్ గుజర్లపూడి సతీష్, షేక్ చిన్న అబ్దుల్లా, నబి, నాగం కార్తీక్, ముత్తినేని నరేంద్ర, శ్రీనివాసరావు, రాజుపాలెం మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, అంచుల నరసింహారావు, షేక్ మస్తాన్, జనసేన నాయకులు సిరిగిరి మణికంత పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త బీపీ మండల్ : తాళ్ళ వెంకటేష్ యాదవ్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గొప్ప సంఘసంస్కర్త బీపీ మండల్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళ వెంకటేశ్ యాదవ్ అన్నారు. సోమవారం తన పర్యటనలో భాగంగా బీసీల ముద్దుబిడ్డ అయినా బీ.పీ.మండల్ విగ్రహం ఏర్పాటు చేసి నేటికీ సంవత్సరమైన సందర్భంగా, వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన బీపీ మండల్ ఒక జమీందారి కుటుంబంలో జన్మించారని తెలిపారు. బీహార్ ప్రాంతంలో పేద బడుగు బలహీన వర్గాల మీద మక్కువతో తనకున్న ఆస్తులన్నీ దానం చేసిన ఒక గొప్ప సంఘసంస్కర్త, మహానుభావుడు బి.పి. మండల్ ఆయన కీర్తిప్రతిష్టలు పొందారని కొనియాడారు. 1978లో మొరార్జీ దేశాయ్ గారి సమయంలో పౌర హక్కుల కమిషన్ చైర్మన్ గా పని చేశారని వ్యక్తం చేశారు. వారి ప్రతిపాదనలు ఇప్పటి బీజేపీ ప్రభుత్వం అయినా అమలు పరచాలి అని విజ్ఞప్తి చేశారు. పౌర హక్కుల చైర్మన్ గా పేద బడుగు బలహీన వర్గాల హక్కుల గురించి పోరాడిన మానవతావాది మన బీ.పీ.మండల్ గారు అని పేర్కొన్నారు.



# వైసిపిలో రాలుతోన్న ప్రధాన కొమ్మలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమయింది. అయితే, టిటిడి ఛైర్మన్ పదవిని జంగా ఆశించారు. ఆసమయంలో ప్రచార మద్యమాల్లో సైతం జంగాకు టిటిడి ఛైర్మన్ పదవిని ఇవ్వటానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే అది కూడా ఆయనకు దక్కలేదు. చివరకు ఆ పదవి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి ఇచ్చారు. దీంతో కొంత డీలా పడిన జంగా రానున్న ఎన్నికల్లో గురజాల టిక్కెట్‌ను ఆశించారు. అనేక అంశాలు, సర్వేల ఆధారంగా మళ్ళీ సిటింగులకే ఇవ్వనున్న ట్లు అధిష్టానం నర్మగర్భంగా తెలియజేయటంతో జంగా వ్యూహాత్మకంగా నియోజకవర్గంలో సమావేశాలు నిర్వహించారు. కొన్న సమాశాల్లో స్థానిక ఎమ్మెల్యేపై ఆరోపణలు కూడా చేశారు. ఇదంతా జరుగతోన్న క్రమంలో పిడుగురాళ్ళలో నిర్వహించిన సభలో అనేక అంశాలను ప్రస్తావించారు. కొందరు కావాలనే కుంపటి రాజేశారని, జంగా వేరే పార్టీలోకి వెళు తున్నారన్న ప్రచారాన్ని విస్తృతం చేశారని ఆవేదనకు గురయ్యారు. ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అవమానించారని ఆరోపణలు చేశారు. పనిలో పనిగా అధిష్టానం పెద్దలను కూడా టార్గెట్ చేశారు. ఈనేపథ్యంలో కొందరు వైసిపి నేతలు ప్రెస్‌మీట్ పెట్టి జంగా వ్యాఖ్యలను ఖండించారు. ఇది ఇలా కొనసాగుతోన్న నేపథ్యంలో సోమవారం వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డిపైనే ఆరోపణాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రి జగన్ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అంటూనే వైసిపిలో బీసీల ప్రాధాన్యత లేకుండా పోయిందని వ్యాఖ్యానిస్తూ..నేతి బీరకాయలో నేయి ఎలా ఉండదో..వైసిపిలో బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉండదని కుండబద్దలు కొట్టారు. 56 కార్పోరేషన్లు ఏర్పాలు చేస్తే అవి అలంకార ప్రాయంగానే మారాయన్నారు. నిధులు కూడా విడుదల చేయని పరిస్థితి ఉందన్నారు.కార్పోరేషన్ ఛైర్మన్లుకు ఇంత వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దర్శన భాగ్యం కల్పించలేదంటే అక్కడ బీసీల పరిస్థితి ఎలా ఉందో అర్ధం చేసుకోవాలని జంగా వ్యాఖ్యానించారునిది ఇలావుండగా, జంగా చేసిన వ్యాఖ్యలు జిల్లాలో కలకలం రేగుతున్నాయి.ఎన్నికల సమయంలో జంగా ఈ వ్యాఖ్యలు చేయడం వైసిపికి అంతగా కలిసివచ్చే అంశం కాదని తెలుస్తోంది. బీసీ ఆత్మగౌరవంపై దెబ్బకొట్టిన నేపథ్యంలో ఆత్మగౌరవ పోరాటం చేస్తానని జంగా ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం విశేషం.కాగా ఈ నెల 14 న నర్సరావులపేటలో వైసిపి ఎంపి అభ్యర్ధి అలిల్ కుమార్ యాదవ్ రాక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభపై జంగా వ్యాఖ్యల ప్రభావం ఉంటుందా..? అన్న కోణంలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే జంగా పార్టీ మారాలన్న భావనతో ఆయన డైరెక్టుగా వైసిపిపై అటాక్ మొదలు పెట్టినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే జంగా టిడిపి చేరుతున్నట్లు ఆయన గురజాల, నర్సరావుపేట టిక్కెట్ ఆశిస్తున్నట్లు పుకార్లు వ్యాపించాయి. అయితే గురజాల టిడిపి అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావు పేటరు ఖరారు అయిన నేపథ్యంలో నర్సరావుపేట టిక్కెట్ దాదాపుగా ఖరారు అయినట్లుగా పుకార్లు వ్యాపించాయి.అయితే ఇంత వరకు టిడిపి నుంచి ఎలాంటి సంకేతం రానట్లుగా కూడా పుకార్లు పుడుతున్నఆయి. టిడిపి ఎంపి అభ్యర్థిగా భావిస్తున్న లావు కృష్ణదేవరాయలు కృషి, టిడిపి అధినేత నిర్ణక్ష్మీం పైనే జంగా పయనం ఉండవచ్చన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా వైసిపిలో జరుగతోన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎంపి లావు కృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి ఖార్జునరావు, ఏలూరు ఎంపి బాలశౌరి ఎమ్మెల్యే పార్ధ సారది పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ జంగా అధినేతపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో వైసిపి చెట్టుకు ఇప్పటి వరకు ఉన్న ప్రధాన కొమ్మలు రాలుతున్నట్లుగా తెలుస్తోంది. భవిష్యత్తులో ఇంకా ఎన్ని వికెట్లు పడబోతున్నాయో టిడిపి ఆశక్తిగా చూస్తోంది.

### "నేను ఉన్నాను... నేను విన్నాను" అనే డైలాగ్ తో

# ప్రజలను వంచించిన జగన్

## మాజీ మంత్రి "కన్నా" విమర్శ





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు సోమవారం "మై ఫస్ట్ ఓట్ టూ సిబిన్" ప్రోగ్రాం మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మొదటిసారి ఓటు వేసే వారికి "కన్నా" శుభాకాంక్షలు తెలిపారు. 2019లో జగన్మోహన్ రెడ్డి యువతని నమ్మించారని పేర్కొన్నారు. " నేను అధికారంలోకి వస్తే స్పెషల్ స్టేటస్, రైల్వే జోన్లు, పరిశ్రమలు తీసుకువచ్చి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పు కొచ్చారన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు తగ్గిస్తామని, సంక్షేమ కార్యక్రమాలు చేస్తానని అనేక రకాల వాగ్దానాలు చేసి, "నేను ఉన్నాను... నేను విన్నాను" అని ఒక డైలాగ్ తో రాష్ట్ర ప్రజలందరిని నమ్మించాడని ఎద్దేవా చేశారు. తన తండ్రి అధికారంను అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడ్డాడని, 16 నెలలు జైల్లో ఉన్న ముద్దాయి కూడా ఈరోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. మీకు బంగారు భవిష్యత్తు కావాలంటే చంద్రబాబునాయుడు లాంటి విజినరీ ఉన్న లీడర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అది సాధ్యపడుతుందని లక్ష్మీనారాయణ చెప్పారు. ఇద్దరి చరిత్రలు మన కళ్ళ ముందు ఉన్నాయని, చంద్రబాబు నాయుడు విజన్ 20 20 ఐటి ఎంత అభివృద్ధి చేశారో హైదరాబాద్ నగరాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి నేర చరిత్ర కూడా మన కళ్ళముందే కనబడుతుందన్నారు. భవిష్యత్తుపై ఆశలు కోల్పోయిన 200 మంది గ్రాడ్యుయేట్లు ఈ జగన్ రెడ్డి పాలనలో ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. గంజాయి రవాణాలో ఏపీని "జగన్" అగ్రస్థానంలో నిలబెట్టాడని, 2021లో పట్టుబడిన మొత్తం గంజాయి 30% ఏపీలోనే అధికారులు స్వాధీనం చేసుకున్నారని, యువతను వాటికి బానిసలుగా తయారు చేస్తున్నాడని "కన్నా" విమర్శించారు. జగన్ రెడ్డి ప్రజా వేదిక కూల్చివేత దగ్గరనుంచి ఒక్కటి కూడా కట్టడం మనం చూడలేదన్నారు. ఒకసారి యువత కూడా ఆలోచించాలని... మీ కుటుంబంలో గానీ, మీ స్నేహితులను కానీ, బంధువులకి కానీ, మనం ఎందుకు ఓటు వేయాలో కూడా తెలియజేసి, చంద్రబాబు నాయుడుకి ఓటు వేపిద్దామని ఈ రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తొలి విడత ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, చిన్నబోయిన రాఘవ్ నిర్వహించారు. వక్కంటి అజయ్, కోమటినేని శ్రీనివాసరావు, తమ్మా సుధాకర్ రెడ్డి, నూర్ భాషా జానీ బాబు, ఆళ్ల అమరేశ్వర రావు, పల్లపాటి పెద్దిరాజు, కట్టకం రామకృష్ణ, ఆతుకూరి నాగేశ్వరరావు, నాగం కార్తీక్, షేక్ వలి, అన్నా సుమన్, తోట అంబిక, మన్నవ శారద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన బాప్టిస్ట్ చర్చి దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పిన్నెల్లి





విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

మాచర్ల మండలంలోని నాగులవరం గ్రామంలో 25 లక్షలు రూపాయల వ్యయంతో నూతనంగా బాప్టిస్ట్ చర్చి దేవాలయం నిర్మించారు. చర్చి ప్రతిష్ట మహోత్సవంలో మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి కావాల్సిన అవసరమైన తన వంతు ఆర్థిక సాయం చేశానని ఇచ్చిన మాట తప్పకుండా చర్చి నిర్మాణానికి కావలసిన అవసరమైన తన వంతు ఆర్థిక సాయం చేశామ అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన హామీలను గడిచిన ఐదు సంవత్సరాలలో ఒకటి తప్పకుండా పేద ప్రజలకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతూ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా చేశారన్నారు అలాగే మాచర్ల నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడూ తాను అండగా ఉంటూ వాళ్ళకి కావాల్సిన అవసరాలను తెలుస్తూ ప్రజలలో మమేకమై వారి ప్రతి కష్టాలను తన కష్టంగా భావించి పేద ప్రజల అభివృద్ధి తన లక్ష్యంగా పనిచేస్తున్నానని చెప్పారు. దేవుడిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి మంచి చేకూరాలని మీరందరూ ఆయురా రోగ్యాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఎంపీపీ బూడిద మంగమ్మ బూడిద శ్రీనివాసరావు,సైదులు ఆధ్వర్యంలో ఈనెల 15వ తారీకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా ముందుగానే ఆయన చేత కేక్ కట్ చేయించారు. అలాగే బూడిద శ్రీనివాసరావు, బూడిద సైదులు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై పాటించిన నూతన పాటను ఆయన చేత విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జడ్పిటిసి మల్లు స్వామి, మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, నాగులవరం సర్పంచ్ గోగి రెడ్డి వెంకటరమణ వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాశ్ రెడ్డి, కొత్తపల్లి ఎంపీటీసీ పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, కొప్పునూరు సర్పంచ్ నోముల కృష్ణ, చింతల్ తండా సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి బాలాజీ వెంచర్‌లో అక్రమాలు నిజం: డాక్టర్ అరవిందబాబు

- మొదట వెంచర్ తో తనకు సంబంధం లేదన్న గోపిరెడ్డి ఇప్పుడు వెంచర్ తనదేనని ఒప్పుకున్నారు
- ఇనాం భూములు ప్రైవేట్ వెంచర్లో ఎలా కలుపుకున్నారు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

మొదట సాయి బాలాజీ వెంచర్ కు తనకు ఏ సంబంధం లేదని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇప్పుడు తనదేనని ఒప్పుకుని దొరికిపోయారని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయి బాలాజీ వెంచర్ లో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ భూమి లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.మొదట సాయి బాలాజీ వెంచర్ కి తనకు సంబంధం లేదని చెప్పిన గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ లో మాత్రం వెంచర్ తనదేనని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ వెంచర్లో ప్రభుత్వ భూమి 175 నుంచి 207 మధ్యలో ప్రభుత్వ భూమి,ఇనాం భూముల ఉందని చెప్తే ప్రభుత్వ భూమే లేదని అది ప్రైవేటు వ్యక్తులదని చెప్తున్నారని ఆ ప్రైవేట్ వ్యక్తులకు భూమి ఎలా వచ్చిందో చెప్పాలని నిలదీశారు.వెంచర్లో మొత్తం 45 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని 183 సర్వే నెంబర్ లో 16.47 ఎకరాల ఇనాం భూమి,207లో ఒక ఎకరం ప్రభుత్వ పోరంబోకు భూమి,నోషన్ ఖాతా ఇలా అన్ని కలిపి 45 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు.తెలుగుదేశం పార్టీ చేసింది ఆరోపణలు కాదని ఆధారాలతో సహా వాస్తవాలను మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేశామని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి దమ్ము,ధైర్యం ఉంటే అవినీతి చేయకపోతే సాయి బాలాజీ వెంచర్ పై కలెక్టర్ తో ఎంక్వయిరీ చేయించాలని డా??చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంచర్లో చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం భూమి మూడున్నర ఎకరాలు ఉన్నాయని ఒప్పుకున్నారని ఆ భూమి అడంగల్ ఎలా నమోదు చేశావో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని ఎద్దేవా చేశారు.ఇనాం భూములకు పట్టాల ఇచ్చారని గోపిరెడ్డి తప్పుడు ఆధారాలు చూపుతున్నారని ఇనాం భూములు ప్రైవేటు వెంచర్లకు ఎలా కలుపుకున్నారో,అ భూముల ఎలా అమ్ముకున్నారో ఆ అధికారం ఎవరిచ్చారో అరవింద బాబు నిలదీశారు. అరవింద బాబు వెంచర్ ప్లాను చూపిస్తూ ప్రభుత్వ భూమి వివరాలను మీడియా ముఖంగా ప్రజలకు బహిర్గతం చేశారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి పేదలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు.గోపిరెడ్డి అవినీతి,అక్రమాలను,కుటుంబ పాలనను భరించలేక వైసీపీ నాయకులే వైసీపీని వదిలిపెట్టి పోతున్నారని తెలిపారు.గోపిరెడ్డి అవినీతి,అక్రమాలు బయటపెట్టిన ప్రతిపక్ష నాయకుల పై,బలహీనవర్గాల ప్రజా నాయకుల పై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయాలని గోపిరెడ్డి చూస్తున్నారని ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని ప్రజల ఆస్తులు కాపాడ్డానికి అరవింద బాబు తన ప్రాణాలైనా వదిలేయడానికైనా సిద్ధమన్నారు.గోపిరెడ్డి అవినీతి,అక్రమాల పై అరవింద చేసిన ఆరోపణ తప్పని తేలిస్తే బహిరంగ క్షమాపణ చెప్తానని గోపిరెడ్డి అవినీతి, అక్రమాలు రుజువైతే రాజకీయ సన్యాసం తీసుకుంటార అని సవాల్ విసిరారు. అరవింద బాబు రాడ్డు లేకుండా ఆపరేషన్ చేశాడని గోపిరెడ్డి ఆరోపిస్తూ రాజకీయాల కోసం దిగజారి వైద్య వృత్తిని అవమానిస్తున్నారని అరవింద బాబు వాపోయారు.రాడ్డు లేకుండా ఆపరేషన్ చేస్తే పేషంట్ ఎలా నడుస్తాడని గోపిరెడ్డి ఎంబిబిఎస్ చదివి డాక్టర్ అయ్యాడో లేదా పట్టా కొనుక్కొని డాక్టర్ అయ్యాడో అర్థం కావడం లేదన్నారు.40 ఏళ్ల నుంచి అమూల్య నర్సింగ్ హెూమ్ లో కొన్ని లక్షల ఆపరేషన్లు చేసిన చరిత్ర అరవింద బాబుకుందని చరిత్ర తెలుసుకొని గోపిరెడ్డి మాట్లాడాలని అరవింద బాబు గోపిరెడ్డి పై నిప్పులు చెరిగారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆరోగ్య శ్రీ డబ్బులను నాలుగు కోట్లను రాకుండా గోపిరెడ్డి అడ్డుకున్నారని ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా పేద ప్రజలకు వైద్యం చేస్తానని అరవింద బాబు తెలిపారు.వైసీపీ ఆరోగ్య శ్రీ ఆపించవచ్చు కానీ అరవింద బాబు ఆసుపత్రిని మూయించలేరని అరవింద బాబు ప్రజల మనిషినన్నారు.ఆధారాలు లేకుండా గోపిరెడ్డి ఆరోపణలు చేస్తే సహించేది లేదని అరవింద బాబు మండిపడ్డారు.జగనన్న కాలనీ పేరుతో పాట్లు లేకుండా పట్టాలి ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అరవింద బాబు తెలిపారు.ప్లాట్లు చూపించకుండా పట్టాలి ఇస్తే పేద ప్రజలు ఎక్కడ ఉండాలో గోపిరెడ్డి చెప్పాలని నిలదీశారు.గోపిరెడ్డి అవినీతి,అక్రమాలన్నీ బయటకు తీస్తామని 2024 ఎన్నికల్లో ప్రజల సహకారంతో గోపిరెడ్డిని డక్ అవుట్ చేసి అవినీతి అక్రమార్కులను నరసరావుపేట నుంచి తరిమి కొడతానని హెచ్చరించారు.ఈ సమావేశంలో రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు పులుకురి జగ్గయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమిరామిరెడ్డి,మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు,ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చింతిరాల బాలు, నరసరావుపేట మండల బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల బసవేశ్వర రావు,జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి కొక్కెర గంగాధర్,నరసరావుపేట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మోతాదు హుస్సేన్ పాల్గొన్నారు.

## వరికపూడిశల ప్రాజెక్టుకు రూ.1600కోట్ల నిధులు

# కేటాయించి పనులు ప్రారంభించాలి

వినుకొండ మేజర్‌న్యూస్

వరికపూడిశెల ప్రాజెక్టుకు తక్షణమే రూ.1600కోట్ల నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏపూరి గోపాల్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు వినుకొండ లోని శివయ్య భవన్లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరికపూడిశెల ప్రాజెక్టును 2023 నవంబర్ 15న వర్చువల్‌గా శంకుస్థాపన చేసి పల్నాడు ప్రజలను నమ్మించారని మూడు మాసాలు కావస్తున్నప్పటికిని ఇంతవరకు ఆప్రాజెక్టుకు సంబంధించి ఒక ఇటుక బిళ్ళ కూడా వేసి నిర్మాణం ప్రారంభించలేదని రెవెన్యూ అటవీశాఖ అధికారులను ఎంక్వయిరీ చేస్తే భూమి కేటాయింపులు అటవీ క్లియరెన్స్‌లు జరిగినవని ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించటమేనని చెప్పారని, కానీ ప్రభుత్వం ఈప్రాజెక్టు పట్ల చిత్తశుద్ధి లేనందున ఇంతవరకు నిధులు కేటాయింపు ప్రక్రియ పూర్తి కానందున పనులు మొదలు కాలేదని తెలిపారని దీనిని బట్టి చూస్తే ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఆ వంకతో ఈ ప్రాజెక్టును ఇప్పటిలో మొదలు పెట్టబోరని అర్థమవుతున్నదని అటువంటప్పుడు పల్నాడు ప్రాంతం వెల్దుర్తి దుర్గి బొల్లాపల్లి తదితర మండలాల ప్రజలను నమ్మించడం జగన్మోహన్‌రెడ్డి ఆడిన నాటకం అని ఎన్నికలలో ఓట్లు పొందడం కోసం మాచర్ల వినుకొండ శాసనసభ్యులు వీరు చేయిస్తున్న బూటకపు శంకుస్థాపనలని వారు విమర్శించారు లేకపోతే ఎన్నికల కోడ్ వచ్చేలోగా వెంటనే నిధులు కేటాయింపులు జరిపి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, వరికపూడిశల జలసాధన సమితి నాయకులు రామాంజినాయక్, సిఐటియు నాయకులు హనుమంతారెడ్డి, పి.వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ వరికపూ డిశల ప్రాజెక్టు పల్నాడు ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్లకల అని ఆకలను సాకారం చేయుటకు గత అనేక సంవత్సరాలుగా అఖిల పక్షాలుగా ప్రజాసంఘాలుగా జల సాధన సమితి నుండి ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారని కావున ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని ప్రజలకు తప్పుడు మాటలు చెబుతూ బూటకపు శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను నమ్మించాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని వరికపుడిశల జలసాధన సమితి పేరుతో రేపు జరిగే ఎన్నికలలో మాచర్ల నుండి 100నామినేషన్లు వేస్తామని వారు ఆవేశం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్నికల కోడ్ వచ్చేలోపు ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.




## నేడు శ్రీ కోదండ రామస్వామి వార్షికోత్సవ వేడుకలు



నూజెండ్ల మేజర్‌న్యూస్: శ్రీ కోదండ రామస్వామివారి ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని ఆలయ ధర్మకర్త రేవిళ్ల వెంకటేశ్వర్లు (బుల్లెయ్య నాయుడు) అన్నారు. మండలంలోని అయిన వోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోదండ రామస్వామి ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయ ధర్మకర్త, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ నున్నారు. ఈసందర్భంగా ఉదయం నుంచే ఆలయ ప్రధాన అర్చకుడు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని అలాగే వార్షికోత్సవానికి కుంకుమ పూజలతో పాటు సహస్ర దీపాలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పిట్టంబండలో ఆర్బీకే, హెల్త్ సెంటర్లు ప్రారంభం

వినుకొండ మేజర్‌న్యూస్

మండలం పిట్టంబండ గ్రామం నందు నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్‌సెంటర్‌ల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, నూతన భవనాలను ప్రారంభించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లాబ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన విధానంను తీసుకొచ్చి, 1లక్ష30వేల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ప్రతి సంక్షేమం ను గడప ముందుకు తీసుకొచ్చిన,ఎలాంటి సమస్యలు అయిన మీ గ్రామాలంలోనే పరిష్కార అయ్యే విధంగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ గ్రామ పరిపాలన విధానం తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు అయిన మండలంలో ఉన్న మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన అవసరం ఉండని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందాలని నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులను జమజేస్తున్నాం అని గర్వంగా చెప్పుకునేలా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. అలాగే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్‌ను రూ.1000లు



ఇస్తే ఈనాడు ఆ పెన్షన్‌ను రూ.3000లకు పెంచుకుంటూ వచ్చి, అర్హులైన వారందరికీ ప్రతినెల 1వ తారీఖున తెల్లవారుజామున వాలంటీర్లు ఇంటి వచ్చి మరి పెన్షన్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు సుపరిపాలన అందిస్తే, నేడు వారి బిడ్డగా మరో ముందు వేసి ప్రజలకు మరింత చేరువగా పాలన విధానంలో నూతన ఒరవడిని తీసుకొచ్చింది వైయస్ జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే పేదవారు ధనికులు అవాతారని పెత్తందారులు అందరూ ఒక్కటౌతున్నారని తెలిపారు. ప్రజలు గమనించాలి అభివృద్ధికి, సంక్షేమం కు ప్రజా మద్దత్తు తెలపాలని కోరారు.

## పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



నరసరావుపేట మేజర్‌న్యూస్

నరసరావుపేట లోని స్థానిక పట్టాభిరామ స్వామి వారి దేవస్థానంలో పల్నాడు జిల్లాఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు టీ జీ వెంకటేష్, డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా ఆత్తులూరి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి ప్రదీప్ కోశాధికారిగా సెగు రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ రాజేష్, చీఫ్ ఆర్గనైజర్‌గా తాడువాయి రామకృష్ణ, మరియు కమిటి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా అంబికా కృష్ణ, మహాసభ గౌరవ అధ్యక్షులు జయంతి వేంకటేశ్వర్లు, మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ మహాసభ మాజీ అధ్యక్షులు కాళ్లకూరి నాగబాబు, పెనుగొండ సుబ్బారాయుడు, వాసవిసత్ర సముదాయాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, నరసరావు పేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కపాలవాయి విజయ్‌కుమార్ మహాసభ అధ్యక్షులు చిన్ని రమా సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా మహాసభ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సేవాదళ్, యువజన సంఘం, మహిళా సంఘం అధ్యక్షులు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, వివిధ జిల్లాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష్యులు, పల్నాడు జిల్లాలలోని ఆర్యవైశ్య నాయకులు, వైశ్య పెద్దలు, ప్రముఖులు విచ్చేయగా పల్నాడు జిల్లా నుండి ఆర్య వైశ్యులు బారి సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మున్సిపల్ వర్కర్స్ ధర్నా



వినుకొండ మేజర్‌న్యూస్

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం వినుకొండ మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైనటువంటి సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్నటువంటి సమ్మెను విరమించండి మీ న్యాయమైనటువంటి కోరికలను మేము నెరవేరుస్తామని, ముగ్గురు రాష్ట్ర మంత్రులు కమిటీగా ఏర్పడి మున్సిపల్ కార్మికులకు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించిన కార్మికులకు మంత్రివర్గం హామీలను జీవో రూపంలో విడుదల చేయలేదని, జీవో తయారయ్యి ఉంటే ఆ జీవోను విడుదల చేయాలని మున్సిపల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తూ ఆపివేసినటువంటి సమ్మెను మళ్లీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని భూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంపెంగల అబ్రహం రాజు, యూనియన్ నాయకులు పచ్చిగొర్ల ఏసు, రాచపూడి ఏసు, కంచర్ల కోటేశ్వరరావు, మంద ఇశ్రాయేలు, వెలుగొండ యహోషువ, మార్తమ్మ, నాగరాణి ,రాహేళమ్మ పాల్గొన్నారు.

## సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా రాజేష్ కుమార్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ఎం.రాజేష్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ స్టేషన్‌కు ఎస్సై మాత్రమే ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సాయిని పెంచుతూ సీఐ స్థాయి అధికారిని నియామిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ నేపథ్యంలో రాజేష్ కుమార్‌ను ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా నియమించారు. ఆయన ఇప్పటివరకు ప్రకాశంజిల్లా, కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. స్థానిక సిబ్బంది రాజేష్‌కుమార్‌కు సాదరస్వాగతం పలికారు.

## టీడీపీలో నూతన చేరికలు

మాచర్ల మేజర్‌న్యూస్

మాచర్ల మండలంలోని ఏడవ మైలు,తాళ్లపల్లి,జమ్మలమడక, మాచర్ల పట్టణం 17, 22వ వార్డులకు చెందిన సుమారు 75 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ మీద నమ్మకంతోనే, పార్టీలో చేరికలు జరుగుతున్నట్లు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, జిల్లా తెలుగు యువత సెక్రటరీ రామిశెట్టి సైదారావు తదితరులు పాల్గొన్నారు.



## పవర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాచర్ల మండలంలోని భైరవునిపాడు గ్రామంలో 80సంలు పైబడిన ఒంటరి మహిళ యల్లాల సుందరనారాయణమ్మకు 25కేజిల బియ్యం, 2కేజిల కందిపప్పు, నిత్య అవసరాల సరుకులు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయయవాది జి. జె. రావు మాట్లాడుతూ పవర్ ఫౌండేషన్ అనే సంస్థ 12 మంది సభ్యులతో స్థాపించబడి చేయి చేయి కలుపుదాం, నిరుపేద వృద్ధులకు చేయూతనిద్దాం అనే నినాదాంతో మానవ సేవే మాధవ సేవ అని భావించి ఈ సేవా కార్యక్రమాలు జరుపుతున్నాయి. పవర్ ఫౌండేషన్ కన్వీనర్ యరగొర్ల సాంబశివరావు యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుం మాచర్ల పట్టణం మరియు మాచర్ల పట్టణ పరిసర గ్రామాలలో ఒంటరి మహిళ, వృద్ధులను మరియు ఒంటరి వృద్ధులను గుర్తించి వారికి రోజువారీ నిత్య జీవితంలో ఉపయోగపడే నిత్యావసర సరుకులను అందించడం జరుగుతుంది. భవిష్యత్లో దాతల సహాయ సహకారాలతో మరింత మందికి సహాయ సహకరారాలు అందించనున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ గురజాల అప్పారావు చారి, జి రాజు యాదవ్, దశరద్, తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. షర్మిల ఆకస్మికంగా మృతి చెందటం పట్ల మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శారద న్యాయవాదులు దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సోమవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయస్థానం ఆవరణలో జరిగిన సంతాప సభలో ఆమె సేవలను కొనియాడి రెండు నిమషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో నాయమూర్తి శ్రీమతి. ఎన్. శారద, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సిహెచ్.నాగిరెడ్డి, గట్ల సత్యనారాయణ రెడ్డి, బి.నరసింరావు, కె. కృష్ణమూర్తి, రమేష్ బాబు, రాంనాయక్, మస్తాన్ ఖాన్, జోజి,శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం బలోపేతానికి మీ వంతు కృషి చేయాలి: చౌట శ్రీనివాసరావు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘం బలోపేతానికి మీ వంతు కృషి చేయాలని ఆర్య వైశ్య సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి పలు పదవులు చేపట్టిన వారికి చిరు సత్కారం జరిగింది. నరసరావుపేటలో జరిగిన పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘము ప్రమాణ స్వీకారం మహొత్సవ కార్యక్రమంలో పట్టణానికి చెందిన 8 మంది వివిధ హొదాల్లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి చౌట శ్రీనివాస రావు అధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మాజీ వైస్ -చైర్మన్, ఆతుకూరి నాగేశ్వరరావు, ఆర్య వైశ్య సంఘం అద్యక్షులు మద్ది వెంకటేశ్వరరావు, కొత్త లక్ష్మయ్య, కటకం, ఎమ్.వి.ఎల్ నరసింహారావు, కొత్తూరి విశ్వేశ్వరరావు, పోతుగంటి రామకోటేశ్వర రావు, పాల్గొన్నారు. పల్నాడు జిల్లా ఆర్య వైశ్య సంఘంలో సత్తెనపల్లి కీ పెద్ద పీట వేసిన జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు కు చౌట శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. సన్మాన గ్రహీతలు జిల్లా ఉపాధ్యక్షులు బాలనాగు శివ కోటేశ్వరరావు, కార్యదర్శి దేవతి శివ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొప్పురావూరి కాశీ, జిల్లా లీగల్ కమిటీ చైర్మన్ దివ్వెల శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య భాగం చైర్మన్ పోతు గంటి నరసింహారావు, జిల్లా రాజకీయ కమిటీ వైస్- చైర్మన్ జవ్వాజి రామమోహనరావు, జిల్లా లీగల్ కమిటీ వైస్- చైర్మన్ తవ్వా హరినాథ్, జిల్లా ఉపాధి కమిటీ వైస్- చైర్మన్ కటకం సాయి రమేష్ లకు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమములోఆర్య వైశ్య పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## స్వర్గీయ డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేసిన: ఎమ్మెల్యే పిన్నెల్లి



విజయపురిసౌత్, మేజర్ న్యూస్

మాచర్ల మండలంలోని బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం మాచర్ల శాసనసభ్యు లు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామ రెడ్డి కలిసి ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయుచున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీగా ర్యాలీగా తరలివచ్చారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలను మంచిని ఒకసారి గుర్తు చేశారు అలాగే తన కుమారుడు అయిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ తండ్రి కన్నా ఒక అడుగు ముందుకు వేసి తన తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని తెలియజేశారు అందులో ప్రజల ముఖ్యంగా ఆరోగ్యం కోసం చేపట్టిన ఆరోగ్య శ్రీ పథకం ఇప్పుడు ప్రతి కుటుంబానికి 5 లక్షల నుండి 25 లక్షల వరకు లబ్ధి చేకూరే విధంగా ఈ పథకంలో సంస్కరణలు తీసుకొచ్చారు అని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అత్యధిక మెజార్టీ అత్యధిక స్థానాలలో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని గెలిపిస్తారని అలాగే మాచర్ల నియోజకవర్గం లో నిత్యం ప్రజల కష్టాలన్నీ తన కష్టాలుగా భావించి ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చు కుంటూ ప్రజలకు అండగా ఉంటున్న తనను కూడా దాని మెజార్టీతో గెలిపించాలని అన్నారు అనంతరం ఈనెల 15వ తారీఖున పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా ముందుగానే గ్రామ ప్రజలు తన చేత కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జడ్పిటిసి మల్లు స్వామి, మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాస్ రావు, పల్నాడు జిల్లా గొర్రెల పెంపక సంఘం అధ్యక్షుడు బూడిద సైదులు, నాగులవరం సర్పంచ్ గోగిరెడ్డి వెంకట రమణ వెంకటేశ్వర రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ ఓరుగంటి జయప్రకాశ్ రెడ్డి, కొత్తపల్లి ఎంపీటీసీ పోతి రెడ్డి సుజాత కోటిరెడ్డి, కొప్పునూరు సర్పంచి నోముల కృష్ణ ,చింతలతండా సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్, బెల్లంకొండ వారి పాలెం వైఎస్ ఆర్సిపి నాయకులు ఏడు కొండలు, పద్మ, శ్రీధర్ అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల మెడికల్ హాస్పిటల్ , కాలేజీకి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాస్పిటల్, కాలేజీగా నామకరణం: ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల టౌను, మేజర్ న్యూస్

పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి పరిధిలో మెడికల్ హాస్పిటల్ & కాలేజీకి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హాస్పిటల్ & కాలేజీ గా నామకరణం చేసినటువంటి ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. ఇంకా ఆయన మాటల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అత్యధికంగా వెనుకబడిన టువంటి పల్నాడు ప్రాంతానికి ఇప్పటివరకు కనీసం 50 పడకల ఆసుపత్రి కూడా అందుబాటులో లేని పరిస్థితి అటువంటి పరిస్థితి నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన మొదటి సంవత్సరంలోని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా రూ.500 కోట్లతో 600 పడకల మెడికల్ హాస్పిటల్, కాలేజీ శాంక్షన్ చేపించడం జరిగిందన్నారు. ఈ హాస్పిటల్ అందుబాటులోకి వస్తే తలనొప్పి, కాలు నొప్పి నుండి అత్యవసరమైనటు వంటి లివర్ గుండె మార్పిడి, బ్రెయిన్ మార్పిడి అటువంటి పెద్దపెద్ద జబ్బులని ట్రీట్మెంట్ కూడా అందుబాటులోకి వస్తుందని, పల్నాటి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పర్యటన

గుంటూరు మెజర్‌న్యూస్

పట్టణంలోని శారదా కాలనీ లో వాంతులు, విరోచనాలతో కొంత మంది జీజీ హెచ్ లో చేరిన పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని సదరు శారదా కాలనీ లోని వాటర్ ట్యాప్ ల పరిస్తితి , శానిటేషన్ పరిస్థితులను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి తో కలసి పరిశీలించారు. స్థానికులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి సర్వేకు నియమించిన టీములు వారి ఇంటి వద్దకు వచ్చి వివరాలు సేకరించారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం శారదా కాలనీ 9వలైన్ లో డ్రైనేజ్ , రోడ్ల పరిస్థితులను పరిశీలించారు. 22 వ లైన్ లో వున్న డా.వైయ స్సార్ పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.

## సమ్మెను జయప్రదం చేయాలన్న వామపక్షాలు



పిడుగురాళ్ల టౌన్, మెజర్‌న్యూస్

ఈనెల ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్,పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణం లోని కన్నెగంటి హనుమంతు భవనంలో కార్మిక సంఘాలు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాసే విధంగా బ్రిటిష్ కాలం నుంచి పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, అదేవిధంగా గ్యాస్, పెట్రోల్,డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, ప్రజలపై భారాల మోపుతుందని,ప్రభుత్వ ఆస్తులను, కార్పోరేటర్లకు కట్టబెట్టే విధానాలను ఆలంబిస్తుందని,గ్రామంలో రైతులు, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యవసాయం దెబ్బతిన్నదని,వ్యవసాయ కూలీలకు పనులు తగ్గిపోయాయని కావున తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 16వ తేదీ జరిగే దేశవ్యాప్తంగా జరుగు గ్రామీణ బంద్ ,పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు,ఏ ఐఎఫ్టియు న్యూ నాయకులు నీలాద్రి రాంబాబు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకుందాం కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని,ప్రభుత్వ రంగ ఆస్తులను అప్పనంగా అమ్మేస్తుందని,కావున హక్కుల సాధన కోసం ఈ నెల 16వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఏ ఐటియుసి నాయకులు జె కృష్ణ నాయక్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాడే వారిపై ప్రభుత్వం ప్రభుత్వం నిర్బంధ కాండ విధిస్తుందని,అక్రమ అరెస్టులు,కేసులు పెడుతుం దని,నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరన్నారు.ఈ కార్యక్రమానికి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో భారత బచావో నాయకులు షేక్ సర్దార్,సిఐటియు నాయకులు వెంకటకృష్ణ,షేక్ బాబు,రామకృష్ణ, శ్యాంకోటి, సుందర్ రావు,తమ్మిశెట్టి పద్మ, ఇంజనీరింగ్ కార్మికులు ప్రతాప్ కుమార్,వెలుగొండయ్య పాల్గొన్నారు.

## శంకుస్థాపనలో ఎమ్మెల్యే పిఆర్కె



మాచర్ల, మేజర్ న్యూస్:
మాచర్ల రూరల్ పరిధి గ్రామమైన కంభంపాడు గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాలు మరియు వినాయకుని దేవాలయం నిర్మించేందుకు సోమవారం భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ముదిరాజు పెద్దలు, యువకులు, మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భూమి పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముదిరాజులకు ఇచ్చిన మాట ప్రకారం స్థలాన్ని కేటాయించి, ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్, వినాయకుని దేవాలయం నిర్మించుకునేందుకు 40 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ హల్ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకు ముదిరాజులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత



మాచర్ల టౌన్, మేజర్న్యూస్:
మాచర్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద పట్టణానికి చెందిన బత్తుల శివప్రసాద్, ఇరగదిండ్ల శివగోపి ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న 15 లిక్కర్ బాటిల్లను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకుని, ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు సెబ్ సీఐ కిషోర్ తెలిపారు. సీఐ వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# రూ.10వేలు ఇచ్చి లక్ష దోచుకున్న జగన్‌రెడ్డి

**సామాన్యులపై పన్నుల భారం - 30 పథకాలు తొలగించి పేదలకు అన్యాయం చేసిన ప్రభుత్వం**

**5వేల మంది పేదలను మోసం చేసిన ఎమ్మెల్యే బొల్లా - 29వవార్డులో వైసిపిని వీడి 80 కుటుంబాలు టిడిపి చేరిక**





వినుకొండ మేజర్న్యూస్:
రాష్ట్రంలో సాగుతున్న ప్రజావ్యతిరేక వైసిపి ప్రభుత్వం వ్యతిరేకిస్తూ పట్టణంలోని 29వ వార్డు హనుమాన్ నగర్ నుండి పాలడుగు శ్రీను ఆధ్వర్యంలో 80 కుటుంబాలు అధికార వైసీపీ నుండి టిడిపిలో చేరారు. పాలడుగు చిన్ని, పాలడుగు రమణయ్య, కర్ణాటక దుర్గాప్రసాద్, రహమాన్, బుజ్జి, సైదా, దాసరి రేణుక, బుజ్జమ్మ, బండారి బుజ్జి, పుల్లమ్మ, పద్మ, అంజలి, వెంకటలక్ష్మి, మరియమ్మ, వీరాంజనే యులు, ఎస్.కే బుజ్జి, ఇమాంస, ఎస్ కే భాష, అనిల్, రహమాన్, పఠాన్ బాబూలాల్ తో పాటు మిగిలిన కుటుంబాలు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో టిడిపిలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. సందర్భంగా పార్టీలో చేరిన కీలక నాయకులు మాట్లాడుతూ వైసిపి పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిత్యం పేదల జీవనం కష్టతరంగా మారిందని ఉపాధి కల్పనకు వైసీపీ ప్రభుత్వం రాయితీ రుణాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. వివిధ పన్నుల రూపంలో ప్రజలను దోపిడీ చేస్తుందని ఇటువంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వ తీరును ఖండిస్తూ వైసిపి నుండి టిడిపిలో చేరడం జరిగింది అన్నారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఒక్క అవకాశం అని జగన్ రెడ్డి పేద ప్రజలను మోసం చేశాడు అన్నారు. సంక్షేమ అంటూ ఒక చేత్తో పదివేలు ఇచ్చి మరో చేత్తో లక్ష దోచుకుంటున్నాడని విమర్శించారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో ఏడు సార్లు కరెంటు చార్జీలు పెంచడమే కాక మూడు సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యుడిపై మరింత భారాన్ని మోపారన్నారు. పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని జగన్ రెడ్డి పంట గ్యాస్ ధరలు పెంచడం పెట్రోల్ డీజిల్ చార్జీలు పెంచడమే కాక ఇంటి పనులు చెత్త పనులు అంటూ అనేక పన్నులు విధించి సామాన్య ప్రజలను ఇష్టాను సారంగా దోచుకున్నారని విమర్శిం చారు. పేదల అభ్యున్నతికి నాడు చంద్రబాబునాయుడు 30 రకాల పథకాలు ప్రవేశపెడితే జగన్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాలన్నీ తొలగించడమే కాక పేద విద్యార్థుల కోసమే చంద్రబాబు ప్రవేశపెట్టిన విదేశీ విద్యను పక్కనపెట్టి తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఏడాదికి 2.30 లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్ రెడ్డి ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. టిడిపి హయాంలో చంద్రబాబునాయుడు 6.50లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, జాబు కావాలంటే బాబు రావాల్సిందే అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నాడని అన్నారు. 159 కోట్లు పట్టణ శాశ్వత తాగునీటి పథకం నిధులు తెస్తే పూర్తి చేయండి అసమర్థ ఎమ్మెల్యే అని విమర్శించారు. వాటర్‌గడ్డి ద్వారా నియోజకవర్గంలో ఇంటింటికి త్రాగునీటి నాడు టిడిపి ప్రభుత్వంలో 250 కోట్లు నిధులు తెస్తే పూర్తి చేయకుండా ఎమ్మెల్యే ప్రజలను మోసం చేశాడని ఉన్నారు. 1200 తిట్టుకో ఇల్లు 90 శాతం నాడు మేము పూర్తి చేస్తే ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 10శాతం పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వలేక పోయాడని విమర్శిం చారు. 175 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాక 5000 మంది పట్టణ పేదలకు ఏడు కిలోమీటర్ల దూరంలో కొండల్లో గుట్టల్లో సెంటు భూమిచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. రాజకీయ స్వార్థం కోసం ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రజలను చేసిన మోసాలను గుర్తించి రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పాలడుగు శ్రీను ఆధ్వర్యంలో 80 కుటుంబాలు పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబఖాన్, క్లస్టర్ ఇంచార్జ్ సౌదాగర్ జానీ బాషా, రాష్ట్ర కార్యదర్శి షమీమ్ ఖాన్, పల్లమీసాల దాసయ్య, గంధం సుబ్బారావు, దస్తగిరి, రమణయ్య ,గోవింద నాయక్ పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్




నరసరావుపేట మేజర్న్యూస్
రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించి అవరమైన ఫారాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయములోని డా. బి.ఆర్.స్పందన హాలులో కమాండ్ కంట్రోల్ సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజిక వర్గాలలోని మండలాల వారీగా సంబందిత మండల రెవిన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి పండింగ్ శాతాన్ని తగ్గించాలన్నారు. ప్రభుత్వ శాఖలలోని సిబ్బంది వివరాలను సేకరించి త్వరితగతిన డాటాను సిద్దం చేయాలన్నారు. అంతేకాకుండా ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణి, జగనన్న సురక్షా వాలంటీర్ల సర్వే, నవరత్నాలలో భాగమైన పదలందరికి ఇల్లు కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమంలో ఓ.పి.ల శాతం పెంచాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణి, మ్యాజిక్ సోక్ పిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రములో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ.వినాయకం, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ అజయ్ కుమార్, డి.యల్.డి.ఓ వెంకటరెడ్డి, గ్రామ వార్డు సచివాలాయాల అధికారి గౌసియా, కమాండ్ కంట్రోల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జొన్నలగడ్డ యోహాన్



పిడుగురాళ్ల టౌన్, మేజర్న్యూస్
పిడుగురాళ్ల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుండి అందిన సమాచారం మేరకు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునకర్గే ఏఐసిసి పూర్వ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏపీసిసి వైయస్ షర్మిలారెడ్డి, ఏపీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఎలమందరెడ్డి ఆశీస్సులతో పల్నాడుజిల్లా డి.సి.సి ప్రెసిడెంట్‌గా గర్నెపూడి అలెగ్జాండర్ (సుధాకర్) నన్ను ప్రజా సేవకుడిగా గుర్తించి నాపై నమ్మకంతో ఈరోజు జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ నా హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేస్తూ జిల్లా ప్రజల రాజకీయ భవిష్యత్తు కోసం ప్రాంతీయ పార్టీలు కొనసాగిస్తున్న అహంకార స్వభావ నిర్ణయాలను అరికట్టే విధంగా ప్రజలను చైతన్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీని త్వరలో రానున్న ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలిపించే విధంగా కృషి చేస్తానని పల్నాడు ప్రాంత ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు తప్పక కొనసాగిస్తానని తెలియజేస్తాన న్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన “నేటి దినపత్రిక సూర్య” అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో “నేటి దినపత్రిక సూర్య” అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, నరసరావుపేట రూరల్, నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624